క్లుప్తంగా

జాతీయ శక్తి పరిరక్షణ దినోత్సవం

కంబాలచెరువు: స్థానిక ఆర్ట్స్ కళాశాలలో శనివారం జాతీయ శక్తి పరిరక్షణ దినోత్సవం నిర్వహించారు. దీనిలో భాగంగా రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఎనర్జీ లిటరసీ సస్టైనబుల్ ఫ్యూచర్ అనే అంశంపై పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ రామచంద్ర ఆర్‌కే మాట్లాడుతూ ఎనర్జీ లిటరసీ ట్రైనింగ్ సర్టిఫికెట్ కోర్సును ప్రారంభించామన్నారు. స్వరాజ్ ఎనర్జీ ఫౌండేషన్ భాగస్వామ్యంతో మూడు గంటల వ్యవధి గల ఈ సర్టిఫికెట్ కోర్సుతో శక్తి పరిరక్షణ అంశాలు, వినియోగం, సూచనలను తెలుసుకుంటారన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రభుత్వ శక్తి పరిరక్షణ శాఖ పోర్టల్‌లో ఎనర్జీ కన్జర్వేషన్ ప్లెడ్జీలు చెప్పి తద్వారా ధ్రువీకరణ పత్రం పొందవచ్చన్నారు. గ్రీన్ లైఫ్ వే సంస్థ భాగస్వామ్యంతో కళాశాలలో విద్యార్థులందరూ మొక్కను నాటి, దానితో ఫొటో దిగి సోషల్ మీడియాలోని వెబ్‌సైట్‌లో పెట్టవచ్చన్నారు. కార్యక్రమంలో రసాయన శాస్త్ర విభాగాధిపతి టి.శ్రీనివాసరావు, కార్యక్రమ కోఆర్డినేటర్లు డాక్టర్ సురేఖ, డాక్టర్ రాజేశ్వరి పాల్గొన్నారు.

మెప్మా అర్బన్ మార్కెట్



పుష్కర ఘాట్‌లో ఏర్పాటు చేసిన మెప్మా అర్బన్ మార్కెట్

రాజమహేంద్రవరం సిటీ: పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో శనివారం పుష్కర ఘాట్‌లో మెప్మా అర్బన్ మార్కెట్‌ను ప్రారంభించారు. ప్రతి నెలా రెండో శని, ఆదివారాల్లో కొనుగోలుదారులకు అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. మహిళలు తయారు చేసిన తినుబండారాలు, జ్యూట్ బ్యాగులు, వన్ గ్రామ్ గోల్డ్, పచ్చళ్లు అందుబాటులో ఉంటాయన్నారు.

ఎనర్జీ సిస్టమ్స్‌పై అవగాహన సదస్సు



నన్నయలో జరిగిన సదస్సుకు హాజరైన ప్రముఖులు

రాజానగరం: నేషనల్ సైంటిఫిక్ అడ్వైజరీ కమిటీ (ఎన్ఎస్ఏసీ) నిపుణులతో ఆదికవి నన్నయ యూనివర్సిటీ, సైన్స్ అండ్ టెక్నాలజీ అధ్యాపకులకు ఇంటిగ్రేటెడ్ లోకల్ ఎనర్జీ సిస్టమ్స్ అనే అంశంపై శనివారం అవగాహన సదస్సు జరిగింది. సైన్స్ అండ్ టెక్నాలజీలోని ఫండింగ్ ప్రాజెక్టులకు సంబంధించిన వివిధ అంశాలను నిపుణులు తెలిపారు. కెమిస్ట్రీ, ఆక్వాకల్చర్, జియో సైన్సెస్ వంటి రంగాలలో అవకాశాలను వివరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి వీసీ ఆచార్య వై.శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, మాజీ డైరెక్టర్లు ప్రొఫెసర్ కె.విజయ్ మోహన్ పిళ్లై, డాక్టర్ సుకుమార్ దేవోట్టా, డాక్టర్ అశోక్ కుమార్ త్రిపాఠి, వాటర్ రీసోర్సెస్ నిపుణుడు ప్రొఫెసర్ పి.రాజేంద్ర ప్రసాద్, మిషన్ డైరెక్టర్ డాక్టర్ జేబీవీ రెడ్డి, డీఎస్‌టీ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ప్రద్యోత్ కోలే పాల్గొన్నారు.

వేంకటేశ్వరునికి పంచామృతాభిషేకం

పెదపూడి, రంగంపేట: సంపర గ్రామంలో ప్రసిద్ధి చెందిన వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు ఖండవల్లి హనుమంతాచార్యులు స్వామివారికి పంచామృతాభిషేకం, తులసి పూజ, అమ్మవారికి సామూహిక కుంకుమ పూజలు చేశారు. అధిక సంఖ్యలో హాజరైన భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. చంద్రేడులో కొలువైన వేంకటేశ్వరుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిగాయి.

పాటల వేదిక

- గాయకులకు అండగా సింగర్స్ ఫ్రెండ్స్ సొసైటీ
- ఏడేళ్లలో ఎందరికో పునాది
- నేడు ఆనం కళా కేంద్రంలో వార్షికోత్సవం

అల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): ఔత్సాహిక గాయకులకు సింగర్స్ ఫ్రెండ్స్ సొసైటీ వేదికగా నిలుస్తోంది. ఆదిమూలం సాయిబాబా, ఎంవీ అయ్యన్న నేతృత్వంలో పాటల పాడడంపై మక్కువ కలిగిన విశ్రాంత బ్యాంకు ఉద్యోగులు, చార్టెర్డ్ అకౌంటెంట్లు, రైతులు, ఎల్ఐసీ ఏజెంట్లు, గాయకులు, ప్రధానోపాధ్యాయులు, ఎంబీబీఎస్ విద్యార్థులందరూ కలిసి ఏడేళ్ల క్రితం సింగర్స్ ఫ్రెండ్స్ సొసైటీ (ఎస్ఎఫ్ఎస్)ను ఏర్పాటు చేశారు. పాటలు పాడాలనుకునే ఔత్సాహికులను ప్రోత్సహించి, వారు ఉన్నత స్థాయికి ఎదిగేలా దీని ద్వారా సహకారం అందిస్తున్నారు.

ఎందరికో ప్రోత్సాహం

ఎస్ఎఫ్ఎస్ ద్వారా ఇప్పటి వరకూ 15 మంది గాయకులుగా సినిమాలు, పలు పోటీలలో పాల్గొని విజేతలుగా నిలిచారు. వీరిలో రాజమహేంద్రవరానికి చెందిన, ప్రస్తుతం హైదరాబాద్‌లో స్థిరపడిన గారపాటి సుధీర్ ఇప్పటివరకు 20 తెలుగు సినిమాలు, 30 డబ్బింగ్ సినిమాలలో పాటలు పాడే స్థాయికి ఎదిగాడు. అలాగే విశాఖపట్నానికి చెందిన సాయి సన్విద్.. సమంత వాయిస్‌తో సినిమా పాటలు పాడడం జరుగుతుంది. తిరుపతి తేజశ్విని బోల్ బేబీ బోల్ 10వ సిరీస్‌లో విజేతగా నిలిచింది. ఎస్ఎఫ్ఎస్‌లో 33 మంది సభ్యులు ఉన్నారు. ఈ సంస్థ ద్వారా ప్రతి ఏడాది ఇంద్రధనస్సు పేరుతో సంగీత విభావరి నిర్వహిస్తున్నారు. అలాగే ప్రతి నెలా మధుమాసం పేరుతో కార్యక్రమం జరుగుతోంది.

సేవా కార్యక్రమాలు

సింగర్స్ ఫ్రెండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో సభ్యులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కరోనా సమయంలో అవసరమైనవారికి ఆహారం, నిత్యావసరాలను వితరణ చేశారు. జక్కంపూడి నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు రూ.16 వేల విలువైన సౌండ్ సిస్టమ్‌ను బహూకరించారు. కడియం మండలం వీరవరం గ్రామానికి చెందిన పేద విద్యార్థి షేక్ రఫీకి ఉన్నత చదువుల కోసం రూ.25 వేల ఆర్థిక సాయం అందించారు.



ఐదో వార్షికోత్సవం సందర్భంగా గాయకుడు గారపాటి శ్రీధర్‌కు మెమెంటో ఇస్తున్న ఎస్ఎఫ్ఎస్ సభ్యులు

నేడు సంగీత విభావరి

సింగర్స్ ఫ్రెండ్స్ సొసైటీ ఏడో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం సాయంత్రం వెంకటేశ్వర ఆనం కళాకేంద్రంలో ఇంద్రధనుస్సు –7 పేరిట సినీ మ్యూజికల్ నైట్ నిర్వహిస్తున్నట్లు సొసైటీ అధ్యక్షుడు ఆదిమూలం సాయిబాబా, కార్యదర్శి ఎంవీ అయ్యన్న తెలిపారు. ఈ సంగీత విభావరిలో ప్రత్యేక ఆకర్షణగా ఆహా ఐడియల్ 3 సీజన్ విన్నర్ షేక్ నజీరుద్దీన్, రన్నర్ శ్రీకీర్తి హాజరుకానున్నారన్నారు. విశిష్ట అతిథులుగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొంటారన్నారు.

మంచి గుర్తింపు



సింగర్స్ ఫ్రెండ్స్ సొసైటీ నాకు స్ట్రాంగ్ పిల్లర్. సొసైటీ ద్వారా పాటలు పాడుతూ ఎదిగాను. ఇప్పుడు 20 తెలుగు సినిమాలు, 30 డబ్బింగ్ చిత్రాల్లో పాటలు పాడడం జరిగింది. ఆర్‌జీవీ కొండా చిత్రంలో 'కొండా అందరికి అండా' అనే పాటకు మంచి గుర్తింపు వచ్చింది.

– గారపాటి శ్రీధర్, సినీ గాయకుడు, హైదరాబాద్

సేవల్లో సైతం



వివిధ వృత్తులలో కొనసాగుతూ పాటలపై మక్కువ కలిగిన అందరం కలిసి ఏడేళ్ల క్రితం సింగర్స్ ఫ్రెండ్స్ సొసైటీ (ఎస్ఎఫ్ఎస్)ని స్థాపించాం. దీని ద్వారా ఔత్సాహిక గాయకులకు ప్రోత్సాహం లభిస్తోంది. ప్రతి ఏటా ఇంద్రధనస్సు పేరుతో, ప్రతి నెలా మధుమాసం పేరుతో సంగీత విభావరి నిర్వహిస్తున్నాం. ఎస్ఎఫ్ఎస్ ద్వారా సేవాకార్యక్రమాలు చేపడుతున్నాం.

– ఆదిమూలం సాయిబాబా, అధ్యక్షుడు, ఫ్రెండ్స్ సింగర్స్ సొసైటీ, రాజమహేంద్రవరం

ఏకగ్రీవంగా సాగునీటి సంఘాల ఎన్నికలు

రాజమహేంద్రవరం రూరల్: కొంతమూరు పాత వెంకటనగరం పంపింగ్ స్కీమ్ సాగునీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయని ఎన్నికల అధికారి, రాజానగరం ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ అమ్ములదాసు కుమారి తెలిపారు. కొంతమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన ఈ ఎన్నికలలో చైర్మన్‌గా మద్దిపట్ల వెంకట రామకృష్ణ (నల్లబ్బాయి) (కాతేరు), వైస్‌చైర్మన్‌గా అడ్డాల సూర్యారావు (కోలమూరు), డైరెక్టర్లుగా మల్లిన మురళి, మద్దుకూరి సుధీర్ (తొర్రేడు), దండమూడి రామకృష్ణ (కొంతమూరు), నక్కా సూర్యనారాయణ (గాడాల) ఎన్నికయ్యారన్నారు. ఎన్నికలను రూరల్ తహసీల్దార్ జయసూర్యకుమార్, వెంకటనగరం పంపింగ్ స్కీమ్ ఏఈ పిల్లా సత్యనారాయణ పర్యవేక్షించారు. సాగునీటిసంఘం నూతన కమిటీని మాజీ వైస్ ఎంపీపీ గంగిన హనుమంతరావు, దండమూడి ప్రసాద్, పలువురు రైతులు అభినందించారు.



వెంకట నగరం పంపింగ్ స్కీమ్ అధ్యక్షుడు నల్లబ్బాయికి నియామకపత్రం అందజేస్తున్న ఎన్నికల అధికారి కుమారి



కడియం సాగునీటి సంఘం అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, సభ్యులు

కడియం మండలంలో..

కడియం: కడియం సాగునీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. సంఘ అధ్యక్షుడిగా చిక్కాల ఈశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా సూరపురెడ్డి జానకి రామయ్య, సభ్యులుగా ఉంగ్రాజవరపు గణేష్, చిరుకూరి లక్ష్మణరావు, యాగన రాజేశ్వరరావు, యార్లగడ్డ వెంకటరత్నం, గంధం గోవిందు, సింగన వీర బ్రహ్మాజీరావు, ఉండమట్ల దుర్గారావు, నల్లూరి వీర వెంకట పట్టాభి రామకృష్ణలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

- మురమండ సంఘం అధ్యక్షుడిగా గన్ని రామారావు (మురమండ), ఉపాధ్యక్షుడిగా కలిదిండి సూర్యనారాయణ (జేగురుపాడు), సభ్యులుగా పుట్టా మాచారావు, వెలుగుబంటి బుల్లి సత్తిరాజు, బొడ్డు ప్రసాద్, నర్సిపూడి మాచారావు, చాత్రాది వీర వెంకట సత్యనారాయణ, పాలచర్ల శ్రీనివాస్, వేగుళ్ల శ్రీనివాస్, హనుమంతు హరినారాయణ, చలికి కృష్ణారావు, దేవళ్ల రామలింగేశ్వరరావు(రాయుడు) ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి, ఎంపీడీవో రమేష్ తెలిపారు. రూరల్ తహసీల్దార్ పోసిబాబు, ఇరిగేషన్ అధికారులు పర్యవేక్షించారు.

'ఆంధ్రకేసరి' అధ్యక్షుడిగా భాస్కరరామ్

రాజమహేంద్రవరం సిటీ: ఆంధ్రకేసరి యువజన సమితి అధ్యక్షుడిగా ప్రముఖ ఆడిటర్ వి.భాస్కరరామ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జేఎన్ రోడ్డులోని ఏకేసీ కళాశాలలో గల రోటరీ ఫంక్షన్ హాల్లో శనివారం ఆంధ్ర కేసరి యువజన సమితి సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా మార్గాని నాగేశ్వరరావు, కోసూరి చండీప్రియ, ప్రధాన కార్యదర్శిగా సీహెచ్ఎస్ జీఎస్ ప్రసాద్ రెడ్డి, కోశాధికారిగా తొంటెపు వీరభద్ర స్వామి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కూర్మదాసు ప్రభాకర్, కార్యదర్శిగా దాసరి బ్రహ్మగిరీష్ ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షుడు భాస్కరరామ్ మాట్లాడుతూ ఆంధ్రకేసరి యువజన సమితి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, తద్వారా ఆంధ్ర కేసరి విద్యాసంస్థల ప్రగతికి పాటు పడతానని చెప్పారు. కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త విశ్వనాథ గోపాలకృష్ణ, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, చింతపెంట ప్రభాకరరావు, డీవీకే రమేష్, జమ్మి రామారావు, జెట్టి ప్రసాద్, బైర్రాజు ప్రసాదరాజు పాల్గొన్నారు.



ఆంధ్ర కేసరి యువజన సమితి కార్యవర్గ సభ్యులు

అవినీతి జరిగితే ఆధారాలతో నిరూపించాలి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

- గౌతమి సూపర్ బజార్‌పై ఆరోపణలు తగవు
- మాజీ ఎంపీ భరత్‌రామ్‌ను విమర్శిస్తే ఊరుకోం
- వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధి బిల్డర్ చిన్న ధ్వజం

రాజమహేంద్రవరం సిటీ: గౌతమి సూపర్ బజార్ విషయంలో అవినీతి జరిగితే సాక్ష్యాధారాలతో నిరూపించాలని వైఎస్సార్ సీపీ నగర అధికార ప్రతినిధి బిల్డర్ చిన్న డిమాండ్ చేశారు. రాజమండ్రి ప్రెస్ క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్‌పై టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధ అర్థ రహిత ఆరోపణలు చేస్తున్నారన్నారు. భరత్ రామ్‌ను విమర్శించే స్థాయి టీడీపీ నాయకులకు లేదన్నారు. ఎంపీగా మార్గాని భరత్ రామ్ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని నగరంలో సీసీ రోడ్లు వేయించారని, పార్కులను అభివృద్ధి చేశారని, మోరంపూడి ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టారని తెలిపారు. ఆయన మొదలుపెట్టిన పనులకు ప్రస్తుతం టీడీపీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, ఇతర నాయకులు ప్రారంభోత్సవాలు చేస్తున్నారని విమర్శించారు. గౌతమి సూపర్ బజార్‌లో రూ.5 కోట్లు అవినీతి జరిగిందని ఆరోపించడం అర్థరహితమన్నారు. కూటమి పాలనలో ఇసుక, మద్యం దోపిడీ జరుగుతోందని టీడీపీ పార్టీకి చెందిన పత్రికలే రాస్తున్నాయని గుర్తు చేశారు. ఆదిరెడ్డి వాసు ఎమ్మెల్యేగా 70 వేల మెజార్టీతో నెగ్గడం ఈవీఎంల వల్లే సాధ్యమైందన్నారు. సమావేశంలో నందం స్వామి, ఇన్నీసుపేట కో ఆపరేటివ్ బ్యాంక్ వైస్ చైర్మన్ గేడి అన్నపూర్ణరాజు, ఆర్యాపురం సత్యనారాయణస్వామి దేవాలయం డైరెక్టర్ బి.శంకర్, రాజమండ్రి సోషల్ మీడియా కన్వీనర్ కోమ్మోజు దుర్గారావు, చందాసత్రం డైరెక్టర్ గోకడా మట్టయ్య, బూర కనకలింగేశ్వరరావు, శంకు సత్యరాజు పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ శిక్షణ తరగతుల పరిశీలన

కంబాలచెరువు: బీసీ స్టడీ సర్కిల్‌లో ప్రారంభమైన మెగా డీఎస్సీ శిక్షణ తరగతులను రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్, కలెక్టర్ పి.ప్రశాంతి శనివారం పరిశీలించారు. మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ కష్టం, ప్రతిభను నమ్ముకునే వారికి కూటమి ప్రభుత్వం చేయూతనిస్తుందన్నారు. శిక్షణకు ఎంపికైన 204 మంది విద్యార్థులకు వచ్చే ఏడాది ఫిబ్రవరి 12వ తేదీ వరకు తరగతులు కొనసాగుతాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాప్ అవుట్ సంఖ్యకు కారణమైన అంశాన్ని గుర్తించి సంబంధిత సౌకర్యాల కల్పనకు కలెక్టర్ కృషి చేస్తున్న తీరుపై హర్షం వ్యక్తం చేశారు. 18 ఏళ్ల వయసులోనే ఫిడే వరల్డ్ చాంపియన్‌షిప్ విజేతగా నిలిచిన దొమ్మరాజు గుకేష్‌ను మంత్రి అభినందించారు. కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ పోటీ పరీక్షలలో విజయం సాధించాలంటే సబ్జెక్టుపై అవగాహన, చిత్తశుద్ధి, దృఢ సంకల్పం ఉండాలన్నారు. బీసీ స్టడీ సర్కిల్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టామన్నారు. రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి మాట్లాడుతూ శిక్షణను వినియోగించుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు, ఆర్డీవో ఆర్.కృష్ణనాయక్, స్టడీ సర్కిల్ ఇన్‌చార్జి డైరెక్టర్ కేఎన్ జ్యోతి, బీసీ సంక్షేమ అధికారి పీఎం.రమేష్, ఫ్యాకల్టీ సూర్యప్రకాశరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి కందుల దుర్గేష్

ఈపీఎల్ విజేతగా బజాజ్ గ్లాడియేటర్స్



బజాజ్ గ్లాడియేటర్స్‌కు ట్రోఫీ అందజేస్తున్న సోము వీర్రాజు, అడిషనల్ ఎస్పీ చెంచురెడ్డి

ప్రకాశం నగర్: ఈస్ట్ గోదావరి ప్రీమియం లీగ్ (ఈపీఎల్) క్రికెట్ టోర్నమెంట్ విజేతగా బజాజ్ గ్లాడియేటర్స్ జట్టు నిలిచింది. స్థానిక ఎస్పీ కార్యాలయం ప్రాంగణంలోని మైదానంలో శనివారం ఫైనల్ మ్యాచ్ హోరాహోరీగా సాగింది. దీనిలో బజాజ్ గ్లాడియేటర్స్ విజయబావుటా ఎగురవేసింది. అనంతరం జరిగిన బహుమతుల ప్రదానోత్సవానికి బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు, అడిషనల్ ఎస్పీ చెంచురెడ్డి, డాక్టర్ గోరంట్ల రఘుకిరణ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సోము వీర్రాజు మాట్లాడుతూ 16 రోజులుగా 15 జట్లతో ఈ పోటీలు నిర్వహించిన నిర్వాహకులు జై కిషన్, బాలాజీలను అభినందించారు. అడిషనల్ ఎస్పీ చెంచురెడ్డి మాట్లాడుతూ క్రీడల్లో గెలుపుఓటములు సహజమన్నారు. రఘుకిరణ్ మాట్లాడుతూ క్రీడాకారులను ఆదుకునేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ టోర్నమెంట్‌లో రంజీ ట్రోఫీ ఆటగాడు స్టీఫెన్‌ను మెమెంటోతో సత్కరించారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా మణికంఠ, బెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా సంతోష్, బెస్ట్ బౌలర్‌గా నసీరుద్దీన్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌గా సాయి ఎంపికయ్యారు.

క్రిస్మస్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రకాశం నగర్: స్థానిక రాజీవ్ గాంధీ డిగ్రీ కళాశాలలోని క్రీడా మైదానంలో శనివారం క్రిస్మస్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమైంది. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి కందుల దుర్గేష్ బ్యాటింగ్ చేసి ఈ టోర్నీని ప్రారంభించారు. సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, అనుశ్రీ సత్యనారాయణ టాస్ వేసి ఇరు జట్లకు అభినందనలు తెలిపారు.

నర్సరీల ఫోన్ నంబర్లు

సత్యనారాయణ నర్సరీ గార్డెన్స్	94403 18373
సత్యదేవ	93940 89571
వీరహనుమాన్	94401 76254
సత్యనారాయణ	93939 11199
అంబికా	93911 16111
వెంకటసూర్య	99596 97999
సత్యజానకి దుర్గ	93488 85859
విజయదుర్గా	93979 22226
సాయిరామకృష్ణ	94901 67345
శివపార్వతి	98496 95729
తారకజయలక్ష్మి	0883 2453496
ఓం సాయిరామ్	99637 15415
మురళీకృష్ణ	99089 89205
సత్య భాస్కర	94403 95494
వరలక్ష్మి	94403 32989
గౌతమి	94404 90209
దుర్గా ప్రసన్న	93463 14808
లక్ష్మీ	99633 46686
కేదార్‌నాథ్	99892 42413
రంగనాథ్	95736 22999
సాయిరామ్	97013 03991
సత్యసూర్య	94411 43695
జ్యోతి	98660 45378
సూర్యలక్ష్మి	94406 69084
శాంతి	98663 67899
దుర్గామణికంఠ	99497 55666
అనంతలక్ష్మి	98660 00839
వీర వెంకట సత్యనారాయణ	94408 64591
సాయిసత్య	91776 79597
రామాంజనేయ	99664 88419

సినిమాలు



శ్యామల	:	పుష్ప–2
సూర్యమినీ	:	పని
సూర్యప్యాలెస్	:	మిస్‌యూ
స్వామి	:	పుష్ప–2
అశోక	:	పుష్ప–2
శివజ్యోతి	:	పుష్ప–2
అనుశ్రీ	:	పుష్ప–2
రాజా	:	పుష్ప–2
ఊర్వశి	:	మిస్‌యూ
మేనక	:	అమరన్
రంభ	:	ప్రణయగోదారి, సమిధ
కుమారి	:	లక్కీ భాస్కర్
అప్సర	:	పుష్ప–2
నామవరం		
వీఎస్ మహల్	:	పుష్ప–2
ధవళేశ్వరం		
మురళీకృష్ణ	:	పుష్ప–2
కడియం		
వెంకటసూర్య	:	పుష్ప–2

అంగరంగ వైభవంగా..



పిడతలు, ప్రసాదాలను నెత్తిన పెట్టుకుని జాతరలో పాల్గొన్న భక్తులు

వీరంగం చేస్తున్న భక్తురాలు



పిడతలు ధరించి వెళ్తున్న భక్తులు



తాడితోట రెల్లి వీధిలో వడ్డి పోలమాంబ కుంచమాంబ 108వ జాతర ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. దీనిలో భాగంగా శనివారం సత్తెమ్మ తల్లి పిడతలు నిర్వహించారు. ఈ అమ్మవారికి మట్టి కుండల్లో ప్రసాదం వండి ఆలయం నుంచి పొలిమేరలో ఉన్న సత్తెమ్మ తల్లి ఆలయం వరకు తలపై పెట్టుకుని తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో వేలాది భక్తులు పాల్గొన్నారు. జాతర రెండు రోజుల పాటు జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో రెల్లికుల పెద్దలు, రెల్లి యూత్ పాల్గొన్నారు. – రాజమహేంద్రవరం సిటీ